# ఫలితం లేని అదృష్టం

రచన:
'విజయకిరణ్'

సుజాత అప్పుడే కళ్ళు తెరిచింది. ఆమెకు ఒళ్ళంతా నిప్పులుగా వుంది. తనెక్కడ వున్నానా అని అటూ ఇటూ చూసింది, అది ఒక హాస్పిటల్ రూమ్. తను పడుకున్న మంచానికి ప్రక్కగా ఒక చిన్న బల్ల, ఒక కుర్చీ ఆ రూముని అలంకరించాయి. ఎక్కడో గడియారం పది గంటలు కొట్టింది. 'ఏది రాత్రి పది గంటలకు తను బావా సినిమా నుంచి కారులో బయలుదేరారు. బావను వాళ్ళింటి దగ్గర దింపి తను కారులో వెళుతుంది. అంతలో సైడ్ రోడ్ నుంచి ఒక లారీ భయంకరంగా వచ్చి తన కారుని గుద్దేసింది. వెంటనే తనకు స్పృహ పోయింది.' నెమ్మదిగా రాత్రి సంఘటనలు గుర్తుకు రాసాగాయి. తనకు ఏమైంది? తనని ఒకసారి చూసుకుంది, అక్కడక్కడ కట్లు. కాలికి మాత్రం కొంచెం పెద్ద బ్యాండేజి. సుజాతకి భయమొకటి, 'నాకు కాళ్లు వస్తాయా? ఒక కాలికి ఫర్వాలేదు, చిన్న కట్టే. నేను కుంటిదాన్నవుతానా? వచ్చే నెల బావా నేనూ పెళ్లి చేసుకోవాలి. కాని ఈ కుంటిదాన్ని బావ చేసుకుంటాడా?' ఆ అనుమానం ఆమె హృదయాన్ని తొలిచేస్తోంది.

'హల్లో సుజాతా గుడ్మార్నింగ్.'

'మీరేనా డాక్టర్. డాక్టర్ నాకు కాళ్లు వస్తాయా?' కళ్లలో నీళ్లు తిరిగాయి. 'ఏమిటి సుజాతా, మరీ చిన్నపిల్లలా ఏడుస్తున్నావు. నిన్ను నేను అదృష్ట వశాత్తు చూసి ఇక్కడికి తీసుకొచ్చాను. మీవాళ్లు ఇప్పుడే వెళ్ళారు. బావకి ఇంకా ఫోన్ చెయ్యలేదు. నీకు స్పృహ వచ్చేదాకా ఆగుదామని అనుకున్నాను.' ఫామిలీ డాక్టరు ముకుందానికి సుజాత అంటే ప్రత్యేకాభిమానం. పాతికేళ్లుగా సుజాత ఇంటి ఫామిలీ డాక్టర్ కావటాన ఆమె పుట్టిపెరగటం ఆయనకు తెలుసు. ఇంకో రెండు నెల్లలో నువ్వు మామూలుగా నడుస్తావు. అంతవరకు రెస్టు తీసుకోవాలి. కదలకూడదు. నీకేం కావాలన్నా అడుగు, మీ బావ వచ్చేంతవరకు రెస్టు తీసుకో.' డాక్టర్ వెళ్ళిపోయాడు.

సుజాత నిద్ర పట్టడం లేదు. రెండు నెలలు. వచ్చే నెలలో బావా తనూ హాయిగా కాశ్మీర్లో వుంటామని అనుకుంది. కాని విధిని ఎవరు తప్పించగలరు? తను అనుకున్నది అసలు ఎప్పుడూ ఏదీ సవ్యంగా జరగలేదు. రెండేళ్లు క్రితం ఎట్లాగైనా మెడిసన్లో చేరాలని అనుకున్నది. కాని సరిగ్గా సెలక్షన్ టైముకి పాడు టైఫాయిడ్ వచ్చి ఆ అవకాశాన్ని పోగొట్టింది. ఎంతగానో బాధ పడింది. తన ఆశ అడియాశ అయినందుకు. అప్పుడు శేఖరం బావ ఓదార్చితనం శాంతి నిచ్చింది. బియెస్సీలో చేర్చింది. బావ నిజంగా ఎంత మంచివాడు? తను రెండో ఏటిలోకి రాగానే బావ బి.కామ్ పాసై బ్యాంకులో ఉద్యోగం చేయసాగాడు. నాన్నగారూ, మామయ్యా అప్పుడే పెళ్ళి చేద్దామన్నారు గాని తనే చదువ్వాలని పట్టుపట్టింది. బావకూడా సమర్థించాడు. డాక్టర్ వెళ్లి అయిదు నిమిషాలు అయింది. ఇంకా బావ రాడేంటి. సరోజ, నళినీ వస్తే బావుణ్ణు. తన పిచ్చిగానీ వీళ్ళు వస్తారా. హాయిగా బొంబేలోనూ, హైదరాబాదులోనూ కాపురం చేసుకుంటూ వున్నారు. కాని నీరజను తలుచుకుంటేనే బాధగా వుంది. పెళ్ళయిన రెండేళ్ళకి మశూచికం పోసి ఒక కన్ను కాస్తాపోయింది. దాని మొగుడు రోజూ బాధలు పెడతాడట, ఇంకో అమ్మాయిని చేసుకుంటానని అంటాడు కూడా, తనైతే ఎప్పుడో విషం త్రాగేసేది, బావ అలాంటివాడు కాదు, ఎంతో మంచి వాడు. తనను పువ్వుల్లో పెట్టుకొని చూస్తాడు. నిజంగా కుంటిదాన్నయి వుంటే బావ నన్ను చూస్తాడా? అసలు పెళ్ళికి ఒప్పుకుంటాడా? బావ నన్ను తిరస్కరిస్తే తన గతి ఏమిటి?' ఏదేదో ఆలోచిస్తోంది ఆమె మనస్సు. తిరిగి తిరిగి ఆమె ఆలోచనలు ఒక జాగాన్ని చేరుకున్నాయి. బావ నీరజ భర్తలాంటివాడా? కాడా? బావను పరీక్షించి చూడాలి. గాఢంగా అనుకుంది. 'సుజా' పరుగెత్తుకుంటూ వచ్చాడు శేఖర్, అతన్ని విచారంగా చూసింది: సుజాత, 'ఏమిటి సుజా, అలా వున్నావు? కబురు వినగానే పరుగెత్తుకు వచ్చేసా, బాధపడకు'

'బావా నాకు కాలులేదు బావా? ఏడుపు గొంతుకతో అంది సుజాత. నిశ్చేష్టుడే అయ్యాడు శేఖర్. ఏమిటి సుజా నువ్వంటున్నది? నిజమా?' 'అవును బావా, కాని నాకేం బాధగా లేదు. నన్ను నడిపించే నువ్వుండగా నాకేం భయం? వచ్చే నెలలోనేగా మనం కాశ్మీర్ వెళ్ళేది?' ఆత్రంగా చూసింది అతని మొహంలోకి సుజాత. నెమ్మదిగా తలయెత్తాడు శేఖర్, అతని మాట ఒక్కొక్కటి ఆమె హృదయానికి బాణాల్లా గుచ్చుకున్నాయి.' సుజాత నాకు రెండు నెల్లలో పెళ్లి...'నిశ్చయమైంది' అక్కడ నిలువక వెళ్లిపోయాడు. సుజాత కొండ శిఖరాన్నించి అగాధంలోకి త్రోసివేయబడింది.

'డాక్టర్, సుజాత ఇంత బాగా నడుస్తుందనుకోలేదు. చాలా బాగా చేసింది.'

# పునర్జన్మ

రచన: శ్రీ వి. భాస్కర్

నా పేరు అరుణ, M.B.B.S పాసయ్యాను. ప్రస్తుతము ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టరుగా పనిచేయుచున్నాను. నా స్వగ్రామము ఆకివీడు, నా చదువంతా హైదరాబాదులోని విశ్వవిద్యాలయంలో గడచిపోయింది. నేను హైస్కూలు చదువులు చదివేటప్పుడే, నా జీవితం గురించి ఎన్నో కలలు కనేదాన్ని. నా కలలు ఇప్పటివరకు కొన్ని ఫలించాయి, కొన్ని మాత్రం ఫలించలేదు. 'జీవితంలో గొప్పగా చదవాలి, పెద్ద ఉద్యోగము చేయాలి, పది మందిలో మంచిపేరు తెచ్చుకోవాలి. నేను అనుకున్నట్టుగా ఒక డాక్టరును కాగలిగాను. పది మందిలో మంచి పేరూ ఉంది. అయినా వీటిలో పరిపూర్ణ సంతృప్తి చెందలేదు. యవ్వనంలో ఉన్న ప్రతి స్త్రీ ఏమి కోరుకుంటుందో, అదే నేనూ కోరుకున్నాను. నాకో మంచి భర్త లభించాలి. అతడు, నేను చిలకా గోరింకల్లా కాపురం చేయాలి. నన్ను ఎప్పుడూ ప్రేమిస్తూ ఉండాలి. ఎప్పుడూ అతడి ఒడిలో వాలిపోయి ఈ ప్రపంచాన్ని మరచిపోవాలి, ఇద్దరమూ ప్రేమ పక్షులమయి పోవాలి. మా ప్రేమకు హద్దంటూ ఉండకూడదు, కాని ఆశలు నిరాశలయి పోయాయి. నేను M.B.B.S. చదువుతున్నపుడు మా అమ్మా, నాన్న నాకు కొందరు అబ్బాయిలను చూచారు, ఒకరు నా ఆస్తిచూసి ఒప్పుకున్నారు, ఒకరు చదువుచూసి ఒప్పుకున్నారు. కొందరు మా నాన్నగారు ఇస్తానన్న కారు, స్కూటర్‌కు ఆశపడి ఒప్పుకున్నారు, నిజానికి నాకు నచ్చిన వరుడు ఒక్కడూ దొరకలేదు. అందరూ పిచ్చి పిచ్చి గొంతెమ్మ కోరికలు కలవారే తారసిల్లారు. నేనెవరినీ వివాహ మాడటానికి ఒప్పుకోలేదు, చదువు పూర్తయేంతవరకు ఎవరినీ వివాహమాడనని మా నాన్నకు చెప్పాను. కాలేజీలో ఎందరో అందమయిన యువకులు నా చుట్టూ పువ్వుంచుట్టూ తుమ్మెదల్లా తిరిగారు. వారంతా నా అందం గురించే ప్రాకులాడుతున్నారని, నా అందానికి దాసోహం అంటున్నారని గ్రహించాను. నా మనస్సును అర్థంచేసుకుని నన్ను హృదయపూర్వకంగా ప్రేమించే వాళ్ళు ఏ ఒక్కరూ తారసిల్లలేదు. నాకు జీవితంపైనే విరక్తి పుట్టింది. కొన్ని ప్రేమ జంటలు చూస్తున్నపుడు నా మనస్సు అదోవిధంగా బాధపడేది. నన్ను ఎందరో యువకులు N. T. రామారావులా పోజు పెడ్తూ చూస్తుండేవారు. వాళ్ళను చూస్తేనే ఒక విధమయిన అసహ్యమేసేది. పవిత్రమయిన హృదయంతో, అమాయకపు ప్రేమ చూపులతో నన్ను మయిమరపించేటట్టు ఎవరు చూడలేదు. అంతటి అదృష్టం దేవుడు నా నొసట వ్రాయలేదు. నిరాశతో, నిస్పృహతో కాలం గడచిపోయేది. నా స్నేహితురాండ్రు అందరూ నన్ను తెగపొగడేది 'నీ కేమిటే అందరితో ప్రేమింపబడుతున్నావు. ప్రతిరోజూ అందమయిన కుర్రాళ్లు నీ చుట్టూ తిరుగుతారు. మాకా అదృష్టంలేదు.' అనేవాళ్లు. వాళ్ళను చూస్తే జాలివేసేది నాకు-వారు ఇంత పిచ్చిగా ఎందుకు మాట్లాడుతున్నారో తెలియక, 'ఇంతటి చదువుచదివినా ఈ మాత్రం లోక జ్ఞానంలేదే'! అనుకునేదాన్ని.

ఇలాంటి పిచ్చి పిచ్చి ఆలోచనలతో M.B.B.S. పాసయ్యాను. ఫస్ట్‌క్లాస్‌లో వచ్చిన నాకు, త్వరలోనే ఉద్యోగము లభించింది. కొన్ని రోజులు హైదరాబాదులో ప్రాక్టీసు అయిన తరువాత ట్రాన్స్‌ఫర్ చేశారు.

ఇలా రోజులు గడచిపోతున్నాయి:

డాక్టరుగా పేషంట్లను చూడడంతోనే గడచిపోయింది కాలం.

ఒకనాడు ఇంట్లో కూర్చుని ఏదో ఇంగ్లీషు పేపరు చదువుతున్నాను.

మేడం మే ఐ కమిన్! అన్నాడు ఒక వ్యక్తి.

పేపరు ప్రక్కన పెట్టి 'ఎస్. కమిన్' అన్నాను.

అతడు అమాయకంగా భయంభయంగా ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్నాడు.

'సిట్ డౌన్ ప్లీస్' అంటూ ప్రక్కన ఉన్న సోఫా చేర్ చూపించాను.

'ఏమిటి? ప్రశ్నించాను అతన్ని చూస్తూ.

అతడు అమాయకంగా భయంభయంగా నా కళ్ళలోకి చూస్తున్నాడే గాని, ఏమీ మాట్లాడడము లేదు.

---

'నువ్వు ఆమెకంటే రెండాకులు ఎక్కువే చదివావు.' నవ్వుతూ అన్నాడు డాక్టర్.' ఏ పెళ్లి గురించే చెప్పానని పాపం తెలుసుకోలేకపోయింది. 'ఫోనులో మీరు చెప్పగానే నిర్ఘాంతపోయాను. కాని రెండు నెల్లో బాగౌతుంది మీరు చెప్పటంతో కొంచెం కుదటపడ్డాను, నా సుజాతను నాకు దక్కించారు మీ మేలు జన్మలో మరచిపోను. సుజాతను చూసివద్దాము రండి. ఇప్పటికే చాలా ఫీలై వుంటుంది.'

సుజాత గదిలోకి అడుగుపెట్టి ఇద్దరూ అలాగే నిలబడిపోయారు. సుజాత తల బల్లమీద వుంది. ఆమె చెయ్యి బల్బులేని హోల్డర్‌లో వుంది. డాక్టర్ స్విచ్ ఆన్ చేశాడు. ఆమె చెయ్యి వచ్చేసింది. గాని ఆమె ప్రాణాలు అనంతవాయువుల్లోనుండి తిరిగి రాలేదు. శేఖర్ చేష్టలుడిగి నిలబడి పోయాడు.